తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక





హైదరాబాద్ గురువారం 23 - 04 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3


### వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి గుండెలపై

# గులాబీ జెండా ఎగరేస్తాం


## మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి

- రేవంత్‌రెడ్డి కేసీఆర్ సావు కోరడం దుర్మార్గం
- కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు



**ప్రజావారధి/మోత్కూరు**

సీఎం స్థాయిలో రేవంత్‌రెడ్డి మాట్లాడే మాటలను ప్రజలు ఛీదరించుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి గుండెల మీద గులాబీ జెండా ఎగరేస్తామని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలన చేతగాక రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సావు కోరడం దుర్మార్గమని, తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ చనిపోవాలని, కేసీఆర్ సమాధి మీద కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ సమాధి మీద కాంగ్రెస్ జెండా ఎగరడం కాదు..వచ్చే ఎన్నికల్లో నీ గుండెలమీద గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రేవంత్‌రెడ్డికి పాలన చేతగాక కేసీఆర్, బీఆర్ఎస్‌పై తన అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పాలన ఎంత దిగజారిందనేది కాంగ్రెస్ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటల్లో అర్థమవు తుందని, సీఎం మాట్లాడితే ప్రజలకు భరోసా, నమ్మకం కలగాలి కానీ ప్రజల్లో భయం నెలకొందన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడికి అక్కరకు వచ్చేలా రైతు భరోసా ఇవ్వకుండా నెలనెలా చిల్లర ఖర్చులకు ఇచ్చినట్టు ఇస్తూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పాలనపై పట్టులేక రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నాడని, రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ చేసిన అసత్య ప్రచారంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటి దన్నారు. నడి వేసవిలో పారుతున్న కాళేశ్వరం జలాలను చూస్తున్న రైతాంగానికి కాళేశ్వరం గొప్పతనం ఏమిటో అర్థమైందని, కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ చేసిన కుట్రలను రాష్ట్ర రైతాంగం గమనించిందన్నారు.




## మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజావారధి/ఆలేరు**

మేడే ఉత్సవాల్లో కార్మికులంతా ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. ఆలేరులో బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మరిగాడి రమేష్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని గుర్తు చేశారు. కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని, కనీస వేతన చట్టాలు ఏర్పడ్డాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల పొట్టకొడుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు సంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య

ప్రజావారధి/మోత్కూరు

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను వారు సందర్శించారు. వంట గదిలో సరుకులను, విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని వారు పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, భోజన





సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, చదువుకుంటేనే భవిష్యత్ ఉంటుందని, ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్వో యాదమ్మ, సుజాత, పద్మ, వసుంధర ,ఉమ, లక్ష్మీబాయి, అనిత, మౌనిక, ప్రియాంక, చైతన్య పాల్గొన్నారు.

## రేషన్‌కార్డులు, పింఛన్ల తొలగింపు ఫిర్యాదుపై

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా



- రాజకీయ కక్షతోనే పేదల రేషన్‌కార్డులు, పింఛన్ల తొలగించాలని ఫిర్యాదు
- మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేయలేదనే ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు
- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

ప్రజావారధి/మోత్కూరు

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు వేయలేదన్న రాజకీయ కక్షతో మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో పలు కుటుంబాల రేషన్‌కార్డులు, పింఛన్లు తొలగించాలని కాంగ్రెస్ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, రాజకీయ కక్షతో రేషన్‌కార్డులు, పింఛన్ల తొలగింపుపై ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ మోత్కూరు మున్సిపల్ అధ్యక్షుడు జంగ శ్రీను ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 10వ వార్డు ధర్మాపురంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ గెలుపొందడంతో కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక ప్రజలపై రాజకీయ కక్షలకు పూనుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్, నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఊళ్లో లేని వ్యక్తులతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, అధికారులు కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు లొంగి ఏకపక్షంగా చర్యలు తీసుకోవద్దని, రేషన్‌కార్డులు, పింఛన్లు తొలగించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. మోత్కూరు మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో కాంగ్రెస్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూస్వాములు, పెద్ద వ్యాపారులు కూడా పింఛన్లు తీసుకుంటున్నారని, వారికి రేషన్‌కార్డులు ఉన్నాయని, కాంగ్రెస్ నాయకుల పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నా వారు కూడా పింఛన్లు, రేషన్‌కార్డులు తీసుకున్నారని, వాటిపై కూడా విచారణ జరపాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలపై రాజకీయ కక్షలకు దిగి ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, 10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గిరాగాని శ్రీను, కూరెళ్ల పరమేష్, కంచర్ల క్రాంతికుమార్ రెడ్డి, నల్ల ప్రభాకర్, అన్నదాసు విద్యాసాగర్, దాసరి నరేష్, కూరెళ్ల రమేష్, రుద్రపెల్లి గణేష్, చుక్క అశోక్, దాసరి ఏలెందర్, బందెల శ్రీను, వర్రే రాములు, ఎర్రోజు యశ్వంత్, అశోక్, తాడూరి అనంతరెడ్డి, తాడూరి రాజశేఖర్ రెడ్డి, జటంగి పరుశరాములు, ఎల్లముల హనుమంత్, నల్ల మల్లయ్య, తాడూరి భూపాల్ రెడ్డి, జి.నర్సయ్య, జటంగి అశోక్, చీరబోయిన సోమయ్య, చీరబోయిన రాములు, నల్ల మధు, ఏనుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.